క్లుప్తంగా

కనకదుర్గమ్మ ఆలయంలో అఖండ అన్నసమారాధన



అన్నసమారాధనను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాసు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక యడ్లబజారు సెంటర్‌లోని ఉన్న శ్రీ కనకదుర్గా మల్లేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అఖండ అన్నసమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ ముందుగా కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించిన తరువాత అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుణ్ణం నాగబాబు, చెల్లెం ఆనందప్రకాష్, మేకా శేషుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజులు, చిట్టూరి ఏడుకొండలు, ఆలయ చైర్మన్ కావలి శ్రీనివాసు, క్షీరారామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ జోగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

నరసాపురం: చించినాడ గ్రామంలో దళితులకు చెందిన లంక భూములను యలమంచిలి తహసీల్దార్ అక్రమంగా లాక్కోవాలని చూస్తున్నారని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కులవివక్ష వ్యతిరేఖ పోరాటసంఘం కె.క్రాంతి బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మీరా భవన్‌లో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి దళితులు సాగు చేసుకుంటున్న లంక భూములను తహసీల్దార్ లాక్కోవాలని చూస్తున్నారని ఆరోపించారు. భూస్వాముల చేతుల్లో ఉన్న భూముల జోలికి వెళ్లడంలేదన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు బత్తుల విజయకుమార్, కప్పల రత్నరాజు, మాదాసి గోపీ పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



పాలకొల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవ విశ్వాసులు ఉపవాస దీక్షలతో యేసుక్రీస్తుని ఆరాధించి గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకున్నారు. ఏసుక్రీస్తు శిలువ వేసిన రోజును క్రైస్తవ విశ్వాసులు గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటారని ఆర్‌సీఎం చర్చి పాస్టర్ రెవ. యాదాల కిషోర్ అన్నారు. యాళ్లవానిగరువు ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం శిలువ మార్గం ర్యాలీ నిర్వహించారు. యాళ్లవానిగరువు, ముచ్చర్లవారిపుంత, రామయ్యహాలు, యడ్లబజారు సెంటర్ వరకు ఆర్‌సీఎం పరిధిలోని 14 సంఘాల పరిధిలోని 3 వేల మంది విశ్వాసులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. సెయింట్ మేరీస్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర లెబిన్, సెయింట్ జాన్స్ హాస్పటల్ సిస్టర్ డా.జ్యోతి, సిస్టర్ త్రిశ, సీహెచ్ అశోక్, గంటి శ్రీనివాస్, రామారావు, బుజ్జిమాన్, అశోక్, మధు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ గంటా శాంతకుమారి

యలమంచిలి: మేడపాడు గ్రామానికి గడప గడపకూ మన ప్రభుత్వంలో మంజూరైన రూ.20 లక్షలతో చేపట్టే పనులకు శుక్రవారం సర్పంచ్ గంటా శాంతకుమారి శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల వద్ద సిమెంట్ రోడ్డులు నిర్మిస్తున్నట్లు పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ, వార్డు మెంబర్లు గాది వరదయ్య, బాలం రామ్మోహనరావు, కుక్కల సూరిబాబు, కొప్పిశెట్టి జ్వాల, పార్టీ నాయకులు కుక్కల సూరయ్య, బాలం అంజిబాబు, కుసుమే శేకర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

పెనుగొండ: మానవత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం పెనుగొండ మానవత అధ్యక్షుడు, ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బాలచందర్ సాదే ప్రారంభించారు. మానవత చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. కొల్లాటి శ్రీను, మేడపాటి చిరంజీవి రెడ్డి, పడాల జగన్మోహన్‌రెడ్డి, పెనుగొండ వ్యాపారస్తులు, ఎస్ఎస్ఎస్ వలంటీర్లు సహకారంతో చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ కర్రి నరేంద్ర రెడ్డి, మండల చైర్మన్ తేతలి వెంకట కుమార్ రంగా రెడ్డి, కార్యదర్శి తానేటి భాస్కర్ కుమార్, కోశాధికారి బచ్చు లక్ష్మీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్' ఓ బృహత్తర కార్యక్రమం



నరసాపురంలోని ఆరో వార్డులో జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



పాలమూరులో ప్రజా మద్దతు పుస్తకంలో లబ్ధిదారుల అభిప్రాయాలను నమోదు చేస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు



మావుళ్లమ్మపేటలో లబ్ధిదారుని ఇంటికి జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్ స్టికర్‌ను అతికిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' పేరుతో వైఎస్సార్ సీపీ ఓ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని 3వ వార్డు సచివాలయం పరిధిలో శుక్రవారం ముదునూరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వలంటీర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు. వారి సంతృప్తి మేరకు ఇళ్లకు స్టిక్కర్లు అందించారు. ఈ సందర్భంగా ముందుగా వార్డులో వలంటీర్లు, గృహసారధులతో నిర్వహించిన సమావేశంలో ముదునూరి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని చెప్పారు. 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 1.50 కోట్ల కుటుంబాలను, 5 కోట్ల ప్రజలను నేరుగా నేరుగా తమ 7 లక్షల మంది వలంటర్లు, గృహసారథులు కలుస్తారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, మండల అధ్యక్షుడు దొంగ మురళి, కౌన్సిలర్లు పతివాడ పద్మ, కావిలి నాని, ద్వారా గంగా భవానీ, సిర్రా కాంతమ్మ, అడిదల శరత్, నాయకులు పప్పుల రామారావు, చిట్టూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలపై ప్రజాభిప్రాయం సేకరణే లక్ష్యం

పాలకొల్లు అర్బన్: సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతికి అవకాశం లేకుండా వలంటీర్ల ద్వారా నేరు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి సంక్షేమ ఫలాలు అందిస్తున్న తీరు పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారో? లేదో? తెలుసుకోవడమే 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్‌ను శ్రీనివాస్ విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, పట్టణ, మండల పార్టీ కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం.మైఖేల్‌రాజు, పట్టణ, మండల గృహ సారథులు కన్వీనర్లు ఎంఎస్ వాసు, పార్శి వెంకటరత్నం, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, దేవస్థానం చైర్మన్‌లు కోరాడ శ్రీనివాసరావు, కావలి శ్రీనివాసరావు, గాదె వెంకన్న పాల్గొన్నారు. పట్టణంలోని మావుళ్లమ్మపేట, పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధిలోని నాగరాజుపేటలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ ఆరా తీశారు. లబ్ధిదారుల ఇళ్లకు వారి అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అతికించారు. వార్డు ఇన్‌చార్జ్ యడ్ల సత్యనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్ బాబు ఆధ్వర్యంలో పూలపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అవినీతి రహిత పాలనకు కృషి

పెనుమంట్ర: సమాజానికి అవినీతి రహిత పాలన అందించేందుకు జగనన్న ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం పెనుమంట్ర మండలంలోని పాలమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నాగళ్లమెరక, చెన్నాడచెరువు గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా మద్దతు పుస్తకంలో లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని ఆయనే స్వయంగా నమోదు చేశారు. కార్యక్రమంలో ఆచంట నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకురాలు రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, పెనుగొండ ఏఎంసీ చైర్ పర్సన్ వెలగల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి, సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు పెచ్చెట్టి నరశింహమూర్తి, సొసైటీ అధ్యక్షులు కలిదిండి సుబ్రహ్మణ్యరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కలిదిండి దినేష్‌రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ దండు రామచంద్రరాజు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, మాజీ కన్వీనర్ సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బుర్రా రవికుమార్, వడ్లమూడి ప్రదీప్ పాల్గొన్నారు.

దేశంలోనే వినూత్న కార్యక్రమం

పెనుగొండ: 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం దేశంలోనే వినూత్న కార్యక్రమమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు, రుఢా చైర్మన్ మేడపాటి షర్మిళారెడ్డితోకలసి విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు ఏమి చేశామో చెప్పుకోలేని దుస్థితిల్లో గత ప్రభుత్వాలు ఉండేవన్నారు. నాలుగేళ్ల కాలంలో సంక్షేమాన్ని రూ.2లక్షల కోట్లుకు పైగా ఖర్చు చేయడంతో ప్రతీ గడపగడపకూ ధైర్యం గా వెళ్లి వారికి అందించిన సంక్షేమాన్ని వివరించగలిగామన్నారు. రుఢా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ వంటి పవిత్ర గంధాలుగా భావించి అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, ఏఎంసీ డైరెక్టరు గుబ్బల వీరబ్రహ్మం, కాకి లేటి బాపిరాజు, దివిగణపతి, వెలగల శ్రీనివాసరెడ్డి, ఆకిశెట్టి చంటి పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ సైన్యం



వల్లూరులో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



కొడమంచిలిలో సర్వే చేస్తున్న ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్



శిరగాలపల్లిలో సర్వే చేస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు



కొమ్ముచిక్కాలలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

పెనుగొండ: జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్‌కు విశేష స్పందన లభించింది. పెనుగొండ, ఆచంట మండలాల్లో గ్రామాల్లో శుక్రవారం ఉదయం నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇలపర్రులో పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ములపర్రులో వైఎస్సార్ సీపీ నాయకులు, పెనుగొండలో మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, సాక సుబ్రహ్మణ్యం, వడలి, వెంకట్రామపురం, దేవ, సిద్ధాంతం, నడిపూడి, కొఠాలపర్రు,తామరాడ, చినమల్లం, దొంగరావిపాలెంల్లో ఆయా గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ప్రతీ ఇంటికి తిరిగి పథకాలు, అమలు తీరు, వారి అభిప్రాయాలను సేకరించారు. ఆచంట మండలంలో ఆచంటలో సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, కొడమంచిలిలో సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, వల్లూరులో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, భీమలాపురంలో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి మొల్లేటి రామకృష్ణ, పెనుమంచిలిలో సర్పంచ్ గణేషుల శేషవేణి, శేషమ్మ చెరువు, కోడేరుల్లోనూ జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.

యలమంచిలిలో...

యలమంచిలి: 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని 32 గ్రామాల్లో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలగంపూడి గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, యలమంచిలిలో ఎంపీపీ రావూరి వెంకటరమణ, దొడ్డిపట్లలో సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, యలమంచిలిలంకలో మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, చింతదిబ్బలో వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ బొంతు వెంకట కర్ణారెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. వలంటీర్స్‌ను తీసుకుని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. ప్రజల నుంచి ప్రభుత్వానికి అనుకూలంగా అనూహ్య స్పందన రావడంతో పార్టీ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. కొంతేరు గ్రామంలో రాత్రి సమయంలో కూడా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించారు. ఇలపకుర్రులో చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, ఏనుగువానిలంకలో వినుకొండ రవి, మేడపాడులో గుర్రాల వెంకట్రావు, శిరగాలపల్లిలో చిలుకూరి సుబ్బారావు చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పోడూరులో..

పోడూరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని పోడూరు గ్రామ సర్పంచ్ శెట్టి బత్తుల సువర్ణరాజు అన్నారు. పోడూరు గ్రామంలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు , పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ-3 పోడూరి నాగరాజారావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు, గ్రామకమిటీ అధ్యక్షుడు పాలా ఏడుకొండలు, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే కొమ్ముచిక్కాలలో గ్రామకమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీ వర్మ, పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల రామకృష్ణంరాజు, యూత్ నాయకుడు తానేటి సురేష్ తదితరులు ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి అనుమతితో ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. పెనుమదంలో సొసైటీ చైర్మన్ కొర్రపాటి వీరాస్వామి, ఉపసర్పంచ్ పితాని చిన్న పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లు మురళి, పడమటి నాగబాబు, బొడ్డు బాబి పాల్గొన్నారు.

మృత్యువును జయించలేకపోయిన వానరం



వానరాన్ని ఖననం చేస్తున్న అమ్మ చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: రెండు రోజులు క్రితం డ్రెయినేజీలో ఇరుక్కుపోయిన వానరం ఎన్ని వైద్య సేవలందించినా మృత్యువును మాత్రం జయించలేకపోయింది. అమ్మ చారిటబుల్ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం హిందూ శ్మశాన వాటికలో వానరాన్ని ఖననం చేశారు. శుక్రవారం ఫౌండేషన్ సభ్యులు అంబటి సాయితేజ మాట్లాడుతూ బుధవారం డ్రెయిన్‌లో పడిపోయిన వానరానికి వైద్య పరీక్షలు చేసిన అనంతరం సొసైటీ ప్రివెన్షన్ యానిమల్ క్ర్యూయాలిటీ (ఎస్‌పీసీఏ) సంస్థ సభ్యుల సంరక్షణలో ఉంచారని తెలిపారు. గురువారం ఆ వానరం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తమ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో అంబులెన్స్‌లో శ్మశానవాటికకు తీసుకువచ్చి సంప్రదాయబద్ధంగా వానరాన్ని ఖననం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ సభ్యులు సాయికిరణ్, సాయి కిషోర్, ఎరుబండి బాబి, సిద్దిక్, మనీష్, కిషోర్, శిరియాల సాయి, ముత్యాల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ మున్సిపాలిటీగా నరసాపురం



మున్సిపల్ అధికారలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే ప్రక్రియలో అధికారులు, కౌన్సిలర్లు కలిసికట్టుగా పనిచేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీ అభివృద్ధిపై ముదునూరి తన క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో మంచినీటి సరఫరా వ్యవస్థ ప్రక్షాళన కోసం రూ.62 కోట్లతో స్పెషల్ ప్రాజెక్ట్ మంజూరైందని, పనులకు టెండర్లు పిలిచామన్నారు. అలాగే డ్రెయిన్ వ్యవస్థ ప్రక్షాళనకు రూ.217 కోట్లు అంచనాతో స్పెషల్ ప్రాజెక్ట్ మంజూరైందని చెప్పారు. మొదటి దశలో రూ.87 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. మొదటి దశలో 1 నుంచి 9వరకూ వార్డుల్లో పనులు చేపట్టడానికి టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. పట్టణ అభివృద్ధి, సుందరీకరణ అంశంలో అలసత్వం లేకుండా పని చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వేసవిలో ఎక్కడా మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. పారిశుధ్యం మెరుగుపరచాలని ఆదేశించారు. వీధిలైట్లు సమస్యపై ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. టెండర్లు పూర్తయ్యిన అభివృద్ధి పనులు వెంటనే మొదలు పెట్టేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేములదీవిలో సీపీఐ సమావేశం

నరసాపురం రూరల్: సీపీఐ బలోపేతానికి పార్టీ కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి నెక్కంటి క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం నరసాపురం మండలంలోని వేములదీవి గ్రామ సీపీఐ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

అధ్వానంగా రేవులు.. పట్టించుకోని అధికారులు



ఎర్రవంతెన వద్ద అధ్వానంగా ఉన్న స్నానాల రేవు



బ్రాడీపేట వద్ద అత్యంత దారుణంగా ఉన్న స్నానాల రేవు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో కాలువ రేవులంటేనే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కార్తీకమాసం, ధనుర్మాసం వంటి పర్వదినాల్లోనే కాకుండా పట్టణంలో ఉన్న వివిధ ఆలయాల్లో స్వామివార్ల, అమ్మవార్ల కల్యాణోత్సవాల సమయంలో నిర్వహించే చక్రస్నానం వంటి పుణ్య కార్యక్రమాలు, అలాగే అపరకర్మలను కాలువ గట్ల వద్ద జరుపుతూ ఉంటారు. భక్తులు కార్తీకమాసం నెల రోజులూ వేకువజామునే లేచి కాలువలో స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించి కాలువల్లో ఆ దీపాలను వదిలి శివకేశవు లను పూజిస్తుంటారు. ఎంతో భక్తిశ్రద్ధలతో కాలువ స్నానాలు ఆచరించే భక్తులకు కాలువల వద్ద రేవులు అత్యంత అధ్వాన పరిస్థితుల్లో స్వాగతం పలుకుతున్నాయి. పంచారామక్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఆలయానికి వచ్చే భక్తులు పట్టణంలో కాలువ స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుంటారు. అంతే కాకుండా పట్టణంలో వివిధఆలయాల్లో జరిగే స్వామివార్ల కల్యాణోత్సవాల్లో స్వామి, అమ్మవార్లకు నిర్వహించే చక్రస్నానం కాలువ గట్ల వద్దే చేసేవారు. రానురానూ గట్లు అధ్వానంగా ఉండడంతో చక్రస్నానాలు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయాల్లో, నరసాపురం వశిష్ట గోదావరి వద్దకు లేదంటే ఆయా ఆలయాల్లోనే నిర్వహించేస్తున్నారు. అలాగే అపరకర్మలు చేసే వ్యక్తుల పరిస్థితి వర్ణనాతీతం. ఎంత దుర్వాసన వచ్చినా ఎంత అధ్వానంగా ఉన్నా ఈ కార్యక్రమాలు మాత్రం కాలువ గట్టునే చేయాల్సి రావడంతో ఆ సయమాల్లో కార్యక్రమాలు చేసే వ్యక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

రెండు కిలోమీటర్ల మేర కాలువ

పట్టణంలో సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న ఈ నరసాపురం నిడదవోలు కెనాల్లో సుమారు 15 రేవులు వరకూ ఉన్నాయి. వీటిలో భక్తులు, అపరకర్మల కార్యక్రమాలు నిమిత్తం స్నానా లు చేయడానికి వచ్చే జనాలకు అనుకూలంగా ఉండేజువి కేవలం ఐదారు రేవులు మాత్రమే ఉన్నాయి. అవి కూడా పట్టణానికి శివారున ఉన్నాయి. మిగిలిన రేవులు చెత్తాచెదారం, దుర్వాసనతో అత్యంత దుర్గందం వెదజల్లుతున్నాయి. కాలువలో నీరు ఎక్కువగా ఉంటే మెట్లు పై వరకూ నీళ్ల ఉండడంతో స్నానాల కు కొంతవరకూ అనుకూలంగా ఉంటుంది. కాలువ నీళ్ల తక్కువగా ఉంటే ఆ ప్రాంతం అంతా బురదతో ఉంటుంది. దానివల్ల స్నానాలకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇంకా ఒక్కోచోట రేవుల్లో మెట్లపైనే మల విసర్జన కూడా చేస్తుంటారు. కొన్ని రేవుల్లో బట్టలు ఉతకడం, వాహనాలు కడగడం, వంట సామాన్లు కడగడం వంటివి చేస్తుంటారు. దీని వల్ల గట్లు జిడ్డుగా ఏర్పడి జారి పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో మే నెల సమయంలో సుమారు నెల రోజులపాటు కాలువలు కట్టేస్తారు. ఈ సమయంలోనైనా రేవుల వద్ద మునిసిపల్ అధికారులు పరిశుభ్రం చేయించి ప్రమాదాలు జరగకుండా కాలువలో రెయిలింగ్ ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

> **మరమ్మతులకు చర్యలు**
>
> పట్టణ కెనాల్ పరిదిలో ఉన్న రేవుల్లో ఎన్ని అధ్వానంగా ఉన్నాయో పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. ఈ వేసవిలో పనులు పూర్తి చేసేలా ఎస్టిమేషన్లు తయారు చేస్తాం. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కాలువ రేవుల పనులు ప్రారంభిస్తాం.
>
> – సాంబశివుడు, మునిసిపల్ డీఈ, పాలకొల్లు